కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయండి

వైరాటౌన్/కొణిజర్ల, మే 8: తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో శుక్రవారం మాజీ డీసీసీబీ చైర్మన్ రాయల శేషగిరిరావు విగ్రహావిష్కరణకు విచ్చేస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ వైరా మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పోట్ల శ్రీనివాసరావు, కొణిజర్ల మాజీ జడ్పీటీసీ పోట్ల కవిత గురువారం వేర్వేరు ప్రకటనలో పిలుపునిచ్చారు. విగ్రహావిష్కరణ అనంతరం బహిరంగ సభ జరుగుతుందని, కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మంత్రి దామోదరకు వైద్య ఉద్యోగుల వినతి

మంత్రి దామోదర రాజనర్సింహకు వినతి పత్రం అందజేస్తున్న వైద్య ఉద్యోగులు

ఖమ్మం, మే 8: తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వైద్యారోగ్యశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు వినతిపత్రం అందజేశారు. జిల్లా పర్యటన కోసం గురువారం ఖమ్మానికి వచ్చిన ఆయనను ఉద్యోగులు తమ సమస్యలను విన్నవించారు. ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ వ్యవస్థను పూర్తిగా రద్దుచేయాలని, ఇప్పటి వరకూ పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని కోరారు. వేతనాలు, జీవిత బీమా సదుపాయాల వంటి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.సంఘం నాయకులు ఎస్.సందీప్, వీ.కృష్ణారావు, రామకృష్ణ, మోబిన్, కవిత, వీరన్న, పాషా నికత్ తదితరులు పాల్గొన్నారు.

గూడు జాబితాలో చోటు

సంతోషంలో వృద్ధ దంపతులు ఉప్పతల చిన్నా-వీరమ్మ

నమస్తే తెలంగాణ ఎఫెక్ట్

ఖమ్మం రూరల్, మే 8 : ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి జలగంనగర్ కాలనీకి చెందిన వృద్ధ దంపతులు ఉప్పతల చిన్నా-వీరమ్మలకు ఎల్-1 జాబితాలో చోటు దక్కింది. 'ఏడుపదుల వయసులో గూడు కోసం పోరాటం' అనే శీర్షికన 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో గురువారం కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి.. గ్రామంలో సిబ్బంది చేత మరోసారి సర్వే చేయించి ఆ వృద్ధ దంపతుల పేరు ఇందిరమ్మ ఇండ్ల జాబితా ఎల్-1లో చేర్చారు. అవసరమైతే ఇంటి నిర్మాణ బాధ్యతలు అప్పగించిన ఏజెన్సీతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వృద్ధ దంపతుల కుటుంబానికి తమ సహకారం అందిస్తామని పెద్దతండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బానోతు కిశోర్ హామీ ఇచ్చారు. తమకు ఇల్లు మంజూరు కాబోతున్న విషయం తెలుసుకున్న వృద్ధ దంపతులు సంతోషం వ్యక్తం చేస్తూ 'నమస్తే తెలంగాణ'కు కృతజ్ఞతలు తెలిపారు.

వైరా ఏసీపీగా సారంగపాణి

వైరాటౌన్, మే 8: వైరా ఏసీపీగా సారంగపాణిని నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గురువారం రాష్ట్రంలోని పలువురు ఏసీపీలు, డీఎస్పీలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు వైరా ఏసీపీగా పనిచేస్తున్న ఎంఏ రెహ్మాన్‌ను హైదరాబాద్ డీజీపీ కార్యాలయానికి అటాచ్‌మెంట్ చేశారు. తెలంగాణ పోలీస్ అకాడమీలో డీఎస్పీగా పనిచేస్తున్న సారంగపాణిని వైరా ఏసీపీగా నియమిస్తూ అధికారులు ఉత్వర్వులు జారీ చేశారు.

31 వరకు అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ పరీక్షల ఫీజు గడువు

మధిర, మే 8: డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2, 4, 6 సెమిస్టర్ల పరీక్ష ఫీజు గడువు అపరాధ రుసుం లేకుండా ఈ నెల 31వరకు ఉందని మధిర స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ శీలం ఇందిర గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష ఫీజును మీ సేవ, టీఎస్ ఆన్‌లైన్‌లో చెల్లించాలని తెలిపారు. 2, 4, 6 సెమిస్టర్ల పరీక్షలు జూన్ 20 నుంచి జూలై 10వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. వివరాలకు మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల అంబేద్కర్ స్టడీసెంటర్ 96663 66833, 7382929694 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఆర్‌జేసీ సెట్ పరీక్ష హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలి

ఖమ్మం అర్బన్, మే 8: టీజీ ఆర్‌జేసీ సెట్ ప్రవేశ పరీక్షకు సంబంధించి హాల్ టికెట్లను వైబ్ సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవాలని తెలంగాణ గురుకుల కళాశాల జిల్లా కో-ఆర్డినేటర్ బీ రమ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురుకుల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో 2025-26విద్యా సంవత్సరానికి గానూ ఇంటర్ ఫస్టియర్‌లో ఇంగ్లిష్ మీడియం ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ గ్రూపుల్లో చేరేందుకు ఈ నెల 10వ తేదీన పరీక్ష జరుగుతుందన్నారు. వివరాలకు 8008118813లో సంప్రదించాలని కోరారు.

12నుంచి ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు సెలవులు

రఘునాథపాలెం, మే 8: వేసవి కాలం ఎండ తీవ్రత దృష్ట్యా చాంబర్ ఆఫ్ కామర్స్, కార్మిక సంఘాల విజ్ఞప్తి మేరకు ఈ నెల 12వ తేదీ నుంచి జూన్ 6వ తేదీ వరకు ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు సెలవులు ప్రకటిస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఈ విషయాన్ని గుర్తించి మార్కెట్‌కు పంట ఉత్పత్తులను తీసుకరావద్దని కోరారు.

వైద్య విద్యకు చిరునామాగా..ఖమ్మాన్ని తీర్చిదిద్దుతాం

- కొదుమూరు-వందనం వేదికగా నర్సింగ్ కాలేజీ ఏర్పాటుకు చర్యలు
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- మానవ వనరుల అభివృద్ధికి చర్యలు భట్టి, తుమ్మల, పొంగులేటి
- రఘునాథపాలెంలో ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన

శంకుస్థాపన సభలో మాట్లాడుతున్న రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

ఖమ్మం,నమస్తే తెలంగాణ ప్రతినిధి/ మామిళ్లగూడెం, మే 8: ఖమ్మం జిల్లాను వైద్య విద్యకు కేరాఫ్ అడ్రస్‌గా తయారు చేస్తామని రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. రఘునాథపాలెంలో బైపాస్ రోడ్డులో రూ.130 కోట్లతో నూతనంగా నిర్మాణం చేపట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల భవన సముదాయాల పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఖమ్మం జిల్లాలో కొత్తగా మరో ఏడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. ఖమ్మంలో ఆర్గాన్ రిట్రీవల్ సెంటర్‌ను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఎన్‌సీడీ రోగుల సంఖ్యను తగ్గించాలనే ఉద్దేశంతో ప్రతి జిల్లాలో క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్‌ను అందించబోతున్నామన్నారు. చింతకాని మండలం కొదుమూరు -వందనం వేదికగా నర్సింగ్ కళాశాల మంజూరుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మానవ వనరుల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మెడికల్ కళాశాలకు అనుబంధంగా సూపర్ స్పెషాలిటీ వైద్యం ప్రజలకు ఉచితంగా అందుబాటులోకి రాబోతున్నట్లు చెప్పారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఖమ్మానికి మణిహారంగా ఉండే రింగురోడ్డుకు పక్కన వైద్య కళాశాలను ఏర్పాటు చేసుకోవడం సంతోషదాయకంగా పేర్కొన్నారు.

ప్రతిపాదనలు సమర్పించాలి

ఆసుపత్రుల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వైద్యారోగ్య, వ్యవసాయ శాఖల మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, వైద్యశాఖ ప్రధాన కార్యదర్శి క్రిస్టినాతో కలిసి జిల్లా వైద్యాధికారులతో కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని పేదలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు జిల్లా ప్రధాన ఆసుపత్రికి అవసరమైన ప్రతిపాదనలు, వైద్య కళాశాలలో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు చేయాల్సిన ఏర్పాట్లకు సంబంధించిన ప్రతిపాదనలు పూర్తిస్థాయిలో రూపొందించి సమర్పించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. జిల్లాలో జనాభా ఆధారంగా అవసరమైన నూతన పీహెచ్‌సీలు, సబ్ సెంటర్లు, బస్తీ దవాఖానాలు, ఆసుపత్రి భవనాలు, కూలిపోయే స్థితిలో ఉన్న పీహెచ్‌సీలు, సబ్ సెంటర్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు అందించాలన్నారు. కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, సీపీ సునీల్‌దత్, ఎమ్మెల్యేలు రాగమయి, రాందాస్‌నాయక్, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు రాయల నాగేశ్వరావు, నరేంద్రకుమార్, ఫణీందర్‌రెడ్డి, దీక్షారైనా, డాక్టర్ రాజేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, అభిషేక్ అగస్త్య, శ్రీజ, శ్రీనివాసరెడ్డి, సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, పద్మశ్రీ, నర్సింహారావు, రాజేందర్, డాక్టర్ కళావతిబాయి, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన వైద్యశాల తనిఖీ..

ఖమ్మం సిటీ , మే 8: ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులతో కలిసి గురువారం ఆయన జిల్లా ప్రధానాసుపత్రిని తనిఖీ చేశారు.

ఎస్‌హెచ్‌వోలుగా ఇన్‌స్పెక్టర్ల బాధ్యతల స్వీకరణ

మామిళ్లగూడెం, మే 8: ఇటీవల జారీ చేసిన బదిలీల ఉత్తర్వుల నేపథ్యంలో జిల్లాలో నియమితులైన ఇన్‌స్పెక్టర్లు ఆయా స్టేషన్ల ఎస్‌హెచ్‌వోలుగా గురువారం బాధ్యతలు చేపట్టారు. వీరిలో ఖమ్మం వన్ టౌన్, త్రీటౌన్, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్లు టీ.కరుణాకర్, మోహన్‌బాబు, డీ.రమేశ్ ఉన్నారు. ఈ సందర్భంగా వారు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సీపీ సునీల్‌దత్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు.

భారతమ్మకు తాతా మధు నివాళి

తిరుమలాయపాలెం, మే 8: మండలంలోని కేశ్వాపురంలో గురువారం వున్నం భారతమ్మ దశదిన కర్మలకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ హాజరయ్యారు. తొలుత భారతమ్మ చిత్రపటానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. నివాళి అర్పించిన వారిలో తిరుమలాయపాలెం పీఏసీఎస్ చైర్మన్ చావా వేణు, వైస్ చైర్మన్ చామకూరి రాజు, మంచా నాయక్, పరికపల్లి చంద్రశేఖర్, తాత రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

11న మధుసూదన్‌రావు సంస్మరణ సభ

కొణిజర్ల, మే 8: మండలంలోని లాలాపురం గ్రామంలో ఈ నెల 11న జరిగే సంక్రాంతి మధుసూదన్‌రావు సంస్మరణ సభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు తాళ్లపల్లి కృష్ణ గురువారం పిలుపు నిచ్చారు. తొలుత మండల కమిటీ ఆధ్వర్యంలో మధుసూదన్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో చెరుకుమల్లి కుటుంబరావు, బోయినపల్లి శ్రీనివాసరావు, చింతపల్లి ప్రసాద్, బాణోతు హరిచంద్, షేక్ అబ్జల్, లింగాల చిన్నదానయ్య, బొడ్డుపల్లి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రవాదం దేశానికి పెనుప్రమాదం

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

రఘునాథపాలెం, మే 8: ఉగ్రవాదం దేశానికి పెనుప్రమాదమని, అది ఏ రూపంలో ఉన్నా తుది ముట్టించాల్సిందేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సీపీఐ పార్టీ శత వసంత సంబురాల్లో భాగంగా ఆయన గురువారం మండలంలోని ఈర్లపూడిలో జరిగిన పార్టీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఉగ్రవాదంపై పోరుకు సీపీఐ అన్ని విధాలా సహకరిస్తుందని అన్నారు. సభలో సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు, నాయకులు దండి సురేశ్, మహ్మద్ మౌలానా, జితేందర్‌రెడ్డి, జానీమియా, శాఖమూరి శ్రీనివాసరావు, శింగు నర్సింహారావు, బాగం ప్రసాద్, బానోతు రవి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకులను కొనసాగించాలి

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్న 1654మంది అతిథి అధ్యాపకులను కొనసాగించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ గర్ల్స్ కన్వీనర్ సాదిన్ని రజిని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కోరారు. గురువారం చిమ్మపూడి పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యేకు ఆమె వినతిపత్రాన్ని అందజేశారు. నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలను ఇప్పించాలని కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు చింతల రమేశ్, సీపీఐ నాయకులు ఉన్నారు.

సత్తుపల్లి నుంచి హైదరాబాద్‌కు అదనంగా మూడు ఏసీ బస్సులు

మాట్లాడుతున్న డిప్యూటీ ఆర్ఎం మల్లయ్య

సత్తుపల్లి, మే 8: సత్తుపల్లి డిపో నుంచి ప్రతిరోజు ఉదయం అదనంగా మూడు రాజధాని ఏసీ బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ ఖమ్మం డిప్యూటీ ఆర్ఎం మల్లయ్య అన్నారు. గురువారం ఆయన కల్లూరు, వీఎం.బంజర, సత్తుపల్లి, మండలపల్లి, అశ్వారావుపేట బస్టాండ్‌లను సందర్శించారు. సత్తుపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రయాణికుల సౌకర్యార్థం వేసవిలో ఉదయం కూడా ఏసీ బస్సులు నడపాలనే ఉద్దేశ్యంతో మూడు ఏసీ బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సత్తుపల్లి నుంచి ఉదయం 10 గంటలకు సత్తుపల్లి నుంచి రాజధాని ఏసీ బీహెచ్‌సీఎల్ వరకు, 11.30 గంటలకు ఎంజీబీఎస్ వరకు, మధ్యాహ్నం 1.30 గంటలకు ఎంజీబీఎస్ వరకు ఏసీ బస్సులు నడుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రయాణికుల సౌకర్యార్థం అన్ని బస్టాండ్‌లో చల్లటి మంచినీరు అందించేందుకు వాటర్ ఫ్రిజ్‌లు ఏర్పాటు చేశామన్నారు. అన్నపురెడ్డిపాలెం, పాల్వంచ, కొత్తగూడెం ప్రయాణికుల సౌకర్యార్థం అదనంగా ఒక షెడ్ నిర్మించి ప్లాట్‌ఫాం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమావేశంలో డీఎం యు.రాజ్యలక్ష్మి, అసిస్టెంట్ మెకానికల్ ఇంజినీర్ సాహితి, అసిస్టెంట్ మేనేజర్ విజయశ్రీ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితులకు పరామర్శ

బాధితుడిని పరామర్శిస్తున్న లింగాల కమల్‌రాజు, నాయకులు

మధిర, మే 8: మండలంలో ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులను జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు గురువారం పరామర్శించారు. మాటూరుపేట బీఆర్ఎస్ కార్యకర్త కొర్లగంటి శ్రీనివాసరావు, స్వామిరెడ్డి, మోదుగు మోహన్‌రావులు రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆయన వెంట మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, బీఆర్ఎస్ మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మొరబోయిన ప్రసాద్, మాజీ సర్పంచ్ ఎర్రయ్య, మాజీ ఉపసర్పంచ్ కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

జైలును సందర్శించిన డీఎల్ఎస్ఏ చైర్మన్

మాట్లాడుతున్న డీఎల్ఎస్ఏ చంద్రశేఖర్

ఖమ్మం రూరల్, మే 8: మండలంలోని రామన్నపేట డివిజన్ పరిధిలోని జిల్లా జైలును గురువారం జిల్లా లీగల్ సెల్ అథారిటీ చైర్మన్ చంద్రశేఖర్ సందర్శించారు. జైలులోని ప్రతి బ్యారక్‌ను, రికార్డులను పరిశీలించారు. ఖైదీల బాగోగులను తెలుసుకున్నారు. ఖైదీలకు చట్టాల పట్ల అవగాహన కల్పించారు. జైలు పర్యవేక్షకుడు శ్రీధర్, చీఫ్ లీగల్ కౌన్సిలర్ హనుమంతరావు, జైలర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

రూ.20 లక్షలు ప్రమాద బీమా చెక్కు అందజేత

చెక్ అందజేస్తున్న ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్

సత్తుపల్లి, మే 8: మండలంలోని చెరుకుపల్లి గ్రామానికి చెందిన కుంజా రాఘవులు గత ఏడాది నవంబర్ 21న చంద్రయ్యపాలెంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. మృతుడు ఎస్‌బీఐలో ఖాతాదారుడిగా ఉండి బీమా చేయించుకోవడంతో ఎస్‌బీఐ నుంచి వచ్చిన రూ.20 లక్షల ప్రమాదబీమా చెక్కును ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ టీవీఎస్.రామలింగేశ్వర మృతుడి కుటుంబానికి గురువారం అందజేశారు.

సీపీఎస్ పాఠశాలలో ఉచిత వేసవి శిక్షణ

శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

మధిర, మే 8: పట్టణంలోని సీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 'తెలంగాణ రైజింగ్' కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని ఎంఈవో వై.ప్రభాకర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిబిరంలో డ్రాయింగ్, క్యారంబోర్డ్, వాలీబాల్, డ్యాన్స్ తదితర అంశాలలో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

సింగపూర్ కంపెనీతో 'మిస్ట్' కళాశాల ఎంవోయూ ఒప్పందం

ఎంవోయూ ఒప్పంద పత్రాన్ని అందజేస్తున్న కంపెనీ ప్రతినిధులు

సత్తుపల్లిటౌన్, మే 8: హిమోటెక్ ప్రైవేటు లిమిటెడ్ సింగపూర్ కంపెనీతో 'మిస్ట్' అటానమస్ ఇంజినీరింగ్ కళాశాలకు ఎంవోయూ ఒప్పందం జరిగినట్లు గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ తెలిపారు. ఈ ఒప్పందం రెండు సంవత్సరాల వ్యవధిలో బీటెక్ సీఎస్సీ, సీఎస్ఎం విద్యార్థులకు వివిధ రకాల స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ద్వారా ఇంటర్నేషనల్ ఇంటెన్షిప్‌లు, ప్లేస్‌మెంట్స్ పొందేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కంపెనీ ద్వారా పైథాన్ డెవలప్‌మెంట్, మిషన్ లెర్నింగ్, ఏఐ యాప్ డెవలప్‌మెంట్ కోర్సులను విద్యార్థులకు శిక్షణ ద్వారా నేర్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన తరగతి బోధనతో పాటు, అదనపు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను నేర్పించడం ద్వారా ఉద్యోగ అవకాశాలు త్వరగా పొందవచ్చన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఏబీ.శ్రీనివాసరావు, ఇంజినీరింగ్ డీన్ డాక్టర్ జాకీర్‌హుస్సేన్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎంవీ.రామచంద్రరావు, సీఎస్సీ విభాగం అధిపతి పీ.మరేశ్వరరావు, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ టీ.రాఘవరావు, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

పోస్టల్ సేవలను విస్తృతపర్చాలి

పోస్టల్ సూపరింటెండెంట్ వీరభద్రస్వామి

పోస్టల్ సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేస్తున్న పోస్టల్ సూపరింటెండెంట్ వీరభద్రస్వామి

మధిర, మే 8: పోస్టల్ సేవలను ప్రజలకు చేరువయ్యేలా విస్తృత పర్చాలని పోస్టల్ సూపరింటెండెంట్ వీరభద్రస్వామి అన్నారు. గురువారం మధిర సబ్ పోస్టాఫీసులో పోస్టల్ మధిర సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ వై.కోటేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గత వార్షిక సంవత్సరంలో పోస్టల్ సేవలను అత్యుత్తమంగా అందించిన వారికి ఆయన వివిధ కేటగిరిల్లో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పోస్టల్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ నేడు పోస్టాఫీసు ద్వారా ఎన్నో పథకాలు ఉన్నాయని, చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్దవాళ్ల వరకు సేవింగ్స్ పథకాలు ఉన్నాయని వీటిని వారికి అందేవిధంగా కృషి చేయాలని కోరారు. పోస్టాఫీసు ద్వారా యాక్సిడెంట్ పాలసీలు, పోస్టల్ పేమెంట్ బ్యాంకు ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజల్లో విస్తృత సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో పోస్టల్ ఉద్యోగులు, గ్రామీణ తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం పోస్టర్ ఆవిష్కరణ

సత్తుపల్లిటౌన్, మే 8: యువభారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో తలసెమియాతో బాధపడుతున్న చిన్నారుల కోసం ఏర్పాటు చేస్తున్న రక్తదాన శిబిర పోస్టర్లను ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు గురువారం ఆవిష్కరించారు.

యాదవులు ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలి

పెనుబల్లి, మే 8: యాదవులు విద్య, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో అభివృద్ధి చెందాలని యాదవ విద్యావంతుల వేదిక ప్రధాన లక్ష్యమని వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్‌యాదవ్ అన్నారు. స్థానిక లక్ష్య టాలెంట్ స్కూల్‌లో విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు చెక్కిలాల మోహన్‌రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విద్యావంతుల అవగాహన తరగతుల్లో ఆయన మాట్లాడారు. నిరుపేద యాదవ విద్యార్థుల చదువు కోసం సంఘం ఆధ్వర్యంలో ఆర్థికంగా సామం చేయాలన్నారు. చెక్కిలాల మోహన్‌రావు మట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, అప్పుడే అన్ని రంగాల్లో ముందుంటారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగసీతారాములు, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఫసల శ్రీనివాసరావు, కట్టబోయిన మోహన్‌రావు, క్రరి కుటుంబరావు, గుమ్మా రోశయ్య, మహిళా అధ్యక్షురాలు ఇందుమతి, గోస్ వీరభద్రరావు, కొప్పుల రంగారావు, క్రరీ వెంకటేశ్వర్లు, కొప్పుల గోవిందరావు, గాయం తిరుపతిరావు, టేకులపల్లి గోపి, వర్ధనబోయిన నాగేశ్వరరావు, లక్ష్య టాలెంట్ స్కూల్ అధినేత పాలగాని ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న మోదీ

తిరుమలాయపాలెం, మే 8: కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని సీపీఐ(ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా) జిల్లా నాయకుడు కమ్మకోమటి నాగేశ్వరావు అన్నారు. మండలంలోని పిండిప్రోలు, తిప్పారెడ్డిగూడెంలో గురువారం జరిగిన మేడే వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో ఆయన మాట్లాడారు. కార్మికులు తమ హక్కులను కాపాడుకునేందుకు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమాల్లో నాయకులు సోమనపల్లి వెంకటేశ్వర్లు, గోకినపల్లి సరోజన, పులుగుజ్జు వెంకటస్వామి, మీగడ సత్యం, గోకినపల్లి వెంకన్న, నాగయ్య, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
Classifieds

INDUSIND BANK LTD.
COMMERCIAL VEHICLE FOR SALE
1), TS28TB2530-BAJAJ RE CNG BS6-2023. 2). TS28TA9232-BAJAJ RE CNG BS6-2022. 3).TG28T1799-APE AUTO DX CLS BS6- 2024. 4).TG37T0159- MAHINDRA JEETHO STRONG DSL BS6-2024. 5). TG28T1659- BAJAJ RE CNG BS6- 2024
Cell:7337394783
H.No. 6-8-100, 2nd Floor, KNR Mansion, Ganesh Basthi, Kothagudem, Bhadradri Kothagudem Dist.

INDUSIND BANK LTD.
COMMERCIAL VEHICLE FOR SALE
1), MAHINDRA JEETO STRONG DSL BS VI, MODEL :2024, TG 29T 1891, 2). APE XTRA LDX PLUS CLS BS VI, MODEL:2024, TG04T 2170, 3). APE XTRA LDX PLUS CLS BS VI, MODEL:2024, TG04T 2541, 4). MAHINDRA SUPRO PROFITTRUCK MINI VX BS VI, MODEL:2023, TS04UE 5340
Cell: 9959401146
Polas Juice Point Lane, ZP Centre, Beside Sidhardh Hospital Khammam.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

రోడ్డు ప్రమాదంలో యువతికి గాయాలు

ఖమ్మం రూరల్/వైరాటౌన్, మే 8: వైరా సమీపంలో ఓ యువతి ద్విచక్ర వాహనంపై వస్తుండగా లారీ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలై పడిఉంది. ఖమ్మం రూరల్ ఆర్ఐ అతని స్నేహితులతో కలిసి కారులో గురువారం ఉదయం వైరా వస్తుండగా యువతి గాయాలై పడి ఉండడంతో ప్రసాద్ పరిస్థితిని చూసి కారును ఆపారు. గాయపడ్డ యువతిని ప్రథమ చికిత్స నిమిత్తతం వైరా ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లి ప్రథమ చికిత్స చేయించారు. మెరుగైన వైద్య సేవల కోసం 100, 108కి సమాచారం ఇచ్చినప్పటికి గంట సేపు గడిచిన రాలేదు. యువతి బ్యాగులో ఐడీ కార్డు ఆధారంగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగి అని తేలడంతో కమిషనర్ సీసీ పవన్‌కు ప్రసాద్ సమాచారం అందజేశారు. ఈ విషయాన్ని యువతి కుటుంబ సభ్యులకు తెలపడంతో వారు వైరా వచ్చి మెరుగైన వైద్యం నిమిత్తం హైదరాబాద్ తీసుకెళ్లారు.

ఆటో ట్రాలీ పల్టీ ..8 మందికి గాయాలు

కూసుమంచి, మే 8: మిర్చి కూలీకి కూలీలకు తీసుకెళ్తున్న ట్రాలీ ఆటో బోల్తా పడడంతో 8 మందికి గాయాలైన ఘటన కూసుమంచి గంగదేవి చెరువు తురకగూడెం క్రాస్ రోడ్డులో గురువారం చోటు చేసుకున్నది. తురకగూడేనికి చెందిన సుమారు 30 మంది కూలీలతో ట్రాలీ కిష్టాపురం సమీపంలోని మిర్చి కూలీలకు వెళ్లారు. పని ముగించుకొని మధ్యాహ్నం 2 గంటలలకు తిరిగి ఇంటికి వెళ్తుండగా కిష్టాపురం నుంచి చెరుకుకట్ట దిగువ గల క్రాస్ రోడ్డు మలుపు తిప్పే క్రమంలో ట్రాలీ పల్టీ కొట్టింది. ఆటోలో ఉన్న కూలీలకు గాయాలయ్యాయి. చుట్టుపక్కల వారు హుటాహుటీన క్షతగాత్రులను కూసుమంచి ఆసుపత్రికి తరలించారు. ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

వైరాటౌన్, మే 8: చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందిన ఘటన గురువారం మండలంలోని గన్నవరం గ్రామంలో చోటు చేసుకుంది. వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. గన్నవరం గ్రామానికి చెందిన శీలం ఉపేందర్‌రెడ్డి (31) మద్యానికి బానిసయ్యాడు. తల్లిదండ్రులు మందలించడంతో మనస్తాపం చెందిన ఉపేందర్‌రెడ్డి ఈ నెల 2వ తేదీన కలుపు మందు తాగాడు. కుటుంబ సభ్యులు ఖమ్మంలోని ఓ ప్రైవేటు హస్పిటల్‌లో చేర్పించగా చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రాజిరెడ్డి మృతికి వద్దిరాజు సంతాపం

ఖమ్మం, మే 8: ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మీరెడ్డి సోదరుడైన మాజీ శాసనసభ్యుడు రాజిరెడ్డి మృతి పట్ల రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉప్పల్ ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని తన సంతాప సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. రాజిరెడ్డి మృతి పట్ల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే రాజిరెడ్డికి నివాళి

రాజిరెడ్డి భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న కందాళ

కూసుమంచి, మే 8: ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారు రాజిరెడ్డి అనారోగ్యంతో మృతిచెందారు. రాజిరెడ్డి భౌతికకాయాన్ని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సంతాప, సానుభూతి వ్యక్తం చేశారు. రాజిరెడ్డి మరణం తీరని లోటన్నారు.